క్లుప్తంగా

దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ఇవ్వాలని వినతి

భువనగిరిటౌన్ : డిసెంబర్ 12న దేశవ్యాప్తంగా చేపట్టనున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ సోమవారం భువనగిరికి వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి గ్రామీణ తపాలా ఉద్యోగుల జేఏసీఏ (గ్రామీణ డాక్ సేవక్ పోస్టల్ జాయింట్ కమిటీ యాక్షన్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వి.సత్తయ్య కార్యదర్శి వెంకటయ్య దన్ సింగ్ యాదగిరి పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యం



ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్ నాయకత్వంలోనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కొమ్మాయిగూడెం, సర్నేనిగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సర్పంచ్‌లు ధర్నె రాణి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, నాయకులు బందెల రాములు, పోతరాజు సాయి, సాల్వేరు అశోక్, ఎస్కే చాంద్, మిర్యాల మల్లేశం, జాడ సంతోష్, బుర్రి శ్రీశైలం, పాడిచేటి కిషన్, భాస్కర్, రాంరెడ్డి, బొడ్డు అల్లయ్య, బెల్లి అంజయ్య, గణేష్, రవీందర్, రఘు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో మాజీసర్పంచ్ చేరిక

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామ మాజీ సర్పంచ్ నోముల మారయ్య సోమవారం చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు చిరుమర్తి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల సుజాతరవి, ఉపసర్పంచ్ చల్ల అనితసత్యప్రకాష్, గ్రామశాఖ అధ్యక్షుడు సతీష్ ఉన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలి

భువనగిరి రూరల్ : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రావి అశోక్ రెడ్డి, రావి కస్తూరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గాదే కర్ణాకర్, స్వామి, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మద్దతు

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తమ మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, వెంకటేష్, సామల భాస్కర్, శోభన్ బాబు, నరసింహ చారి, పాండు, మోహన్, నరేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తుర్కపల్లి : మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ అబ్జర్వర్, ఐపీఎస్ విపుల్‌కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి, వాసాలమర్రి, గంధమల్ల, మాధాపూర్ గ్రామాల్లో కేంద్రాలను పరిశీలించి, అధికారులకు, పోలీసులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్, ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మోత్కూరు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, చిరుమర్తి యాదయ్య, గుండా రాములు, తీగల నర్సింహ రెడ్డి, పల్లెర్ల భాస్కర్, గొట్టి వెంకన్న పాల్గొన్నారు. మున్సిపాలిటీకి చెందిన మాజీ ఎంపీటీసీ కురుమిళ్ల ప్రమీలరాములు దంపతులు సోమవారం కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీను, నాయిని ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పర్రెపాటి యుగేంధర్, మలిపెద్ది మల్లారెడ్డి, మందుల సురేష్, వెంకన్న, కారుపోతుల శ్రీను, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ,, అన్నెపు పద్మ, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శేఖరాచారి, కనకయ్య, బాబురావు, దుర్గయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామ పంచాయతీ వాటర్‌మెన్ తెల్సూరి శంకరయ్య మృతిచెందాడు. సోమవారం శంకరయ్య మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ అంతటి పద్మారమేష్ సందర్శించి నివాళులర్పించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమెవెంట బద్దుల రమేష్, కందగట్ల శ్రీనివాస్,కూనూరు శ్రీనివాస్, కోడిపాండు, అంతటి మల్లేశం తదితరులు ఉన్నారు.

తెలంగాణను దొంగల పాలు చేయొద్దు



బొమ్మలరామారం : ప్రచారంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

● బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

బొమ్మలరామారం : తెలంగాణ రాష్ట్రాన్ని దొంగల పాలు చేయొద్దని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. మండలంలో మైసిరెడ్డి పల్లి, హాజీపూర్, ధర్మారెడ్డి గూడెం, మల్యాలలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఎద్దు, ఎవుసం తెలియని కాంగ్రెస్ పార్టీల నాయకులు రైతు బంధు ఆపి రైతులను గోస పెడుతున్నారని ఆరోపించారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలంటు రైతులు ముంచడానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, రామిడి రాంరెడ్డి, ఎ వెంకటేష్‌గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, రమాదేవి, వరిగంటి సతీష్ గౌడ్, కొండోజు అంజనేయులు, మల్లేష్ పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తామనే భ్రమలో కాంగ్రెస్ ఉంది : గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: అధికారంలోకి వస్తామనే భ్రమలో కాంగ్రెస్ ఉందని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని గాంధీనగర్‌లో బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో తాను వేల ఎకరాల భూములు కబ్జా చేశానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆమె వెంట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గోర్ల పద్మ, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు అన్నందాసు సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, మాజీ అధ్యక్షురాలు ముక్కెర్ల అండాలు, నాయకులు కాంటేకార్ పవన్, శ్రీనివాస్, లకాన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కూరెల్లలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, జింకల రామకృష్ణ, సీస మహేశ్వరి పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన పెద్ద కుమార్తె అంజనీరెడ్డి సోమవారం మండలంలోని బొందుగుల గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, గ్రామ సర్పంచ్, మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ మర్ల నాగరాజు, గొల్లూరి శ్రీకాంత్, నాయకులు కొమ్ము పాండు, ఇప్ప సిద్దులు పాల్గొన్నారు.

న్యాయవాదుల మద్దతు

ఆలేరురూరల్ : తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర ఘనమైనదని సీనియర్ న్యాయవాది జూకంటి రవీందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డికి న్యాయవాదుల మద్దుతు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సాయిబాబ, రవి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కమిటీ నుంచి మద్దతు తెలుపుతున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వడ్లోజు వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొంగిడి సునీతను మూడోసారి గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

అభివృద్ధిని మరిచిన పాలకులకు బుద్ధి చెప్పాలి

భువనగిరి రూరల్ : అభివృద్ధిని మరిచిన పాలకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని హనుమాపురం, చీమలకొండూరు, బస్వాపురం, అనాజిపురం గ్రామాల్లో ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తూ సీపీఎం నిత్యం ప్రజలలో ఉంటుందన్నారు. ట్రిబుల్ ఆర్ బాధితులు, బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, అంజయ్య, ఎల్లయ్య, ఆంజనేయులు, మల్లేష్, మానిక్యం, నాగరాజు, మధు, గణేష్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

భువనగిరిరూరల్ : మండల పరిధిలోని సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వర దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. పంచముఖ పరమేశ్వర మూలమూర్తికి పంచామృత నిజాభిషేకాలు అలంకరణ బిల్వార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుండా ప్రతిభ, విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, మేనేజర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన ధర్మారం సర్పంచ్

తుర్కపల్లి: మండలంలోని ధర్మారం సర్పంచ్ ధానవత్ మంగ్యానాయక్ సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూ నాయక్, మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, పరమేశ్, ఉప్పలయ్య, శ్రీనివాస్‌నాయక్, లక్ష్మన్ నాయక్ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే గ్యారంటీలను అమలు చేస్తాం



బస్సులో ప్రయాణికురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు జనగాం తదితర గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను ఆశ్వీరదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, ఉప్పల లింగస్వామి తదితరులున్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



ప్రచారం చేస్తున్న కర్నాటక ఎమ్మెల్యే చంద్రలమని

తుర్కపల్లి: బీజేపీతోనే ఆలేరు అభివృద్ధి సాధ్యమని కర్నాటక ఎమ్మెల్యే డాక్టర్ చంద్రలమని అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని పెద్దతండ, జేతురాంతండా, దయ్యబండ తండా, బీల్యా నాయక్ తండా, సంగ్యతండ, రామోజీనాయక్ తండా, రాంపూర్ తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లలితదేవేందర్, శంకర్‌నాయక్, చత్రునాయక్, శ్రీకాంత్‌నాయక్, రాంనాయక్, లక్ష్మన్‌నాయక్ పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



వలిగొండ : దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణ రెడ్డి

● బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

వలిగొండ : ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుర్కపెల్లి , మొగిలిపాక గ్రామాల్లో ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. వలిగొండ మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తెస్తానన్నారు. మండల కేంద్రంలో సొంత నిధులతో విద్యార్థులకు డిగ్రీ కళాశాల నిర్మిస్తానన్నారు. ఈ ప్రాంత మూసీని ప్రక్షాళన చేపడతానన్నారు. ఐటీ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానన్నారు. 30న జరుగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి పథంలోకి తెస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, పనుమటి జగన్‌మోహన్ రెడ్డి, చందా మహేందర్, చ అభితేజ్ రెడ్డి, నాగెల్లి సుధాకర్, నరోత్తం రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గూడూరు నారాయణ రెడ్డికి మంగళ హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు



వలిగొండ : వృద్ధురాలిని ఓటు అడుగుతున్న గూడూరు నారాయణ రెడ్డి

మరోసారి గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తా

● మునుగోడు బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలంతా ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తానని మునుగోడు బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రానున్న ఐదేళ్లలో గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఓట్ల సమయంలోనే గ్రామాల్లో తిరిగే రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, సర్పంచ్‌లు రిక్కల ఇందిరసత్తిరెడ్డి, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం కొండల్, వాకిటి భూలక్ష్మమ్మ భూపాల్‌రెడ్డి, ఎలువర్తి యాదగిరి, సీహెచ్.జంగయ్య, నాయకులు ఎడ్ల మహేందర్‌రెడ్డి, మాచర్ల కృష్ణ, ఢిల్లీ మాధవరెడ్డి, చెక్క శ్రీనివాస్, ఎం.కృష్ణ, మస్తాన్‌బాబు, రిక్కల భాస్కర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కొత్త పర్వతాలు, వాకిటి శివారెడ్డి, కొండ యాదగిరి, గజేందర్, ఎండీ.ఇబ్రహీం, బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



చౌటుప్పల్ : ఎల్లంబావిలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

అభివృద్ధిని చూసి ఓటేయాలి

చౌటుప్పల్ : ప్రజలు అభివృద్ధికి ఓటు వేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, సంజయ్‌బాబు, దయాకరాచారి, ఊడుగు శ్రీనివాస్, కొయ్యడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే.. సేవకుడిగా పని చేస్తా

యాదగిరిగుట్ట : ఆలేరు ప్రజలంతా తనకు ఓట్లు వేసి ఆశీర్వదిస్తే.. సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించి ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కష్టాలు పోతాయన్నారు. ఆలేరు అభివృద్ధి జరగాలంటే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఆలేరులో ఎగిరేది హస్తం జెండా అన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేయాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న, కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు



భువనగిరి : ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్ : రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

● బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయం: పైళ్ల

బీబీనగర్: బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 6,7వ వార్డుల్లో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్ అనురాధపాండు, దిడ్డికాడి భగత్, రాజు, కుమార్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు, ఎన్నికల పట్టణ ఇన్‌చార్జ్ తడక రమేశ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా 13వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, 5వ వార్డులో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, 10వ వార్డులో కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, రవీందర్, మధు, మల్లారెడ్డి, అఖిలబలరాం, పాల్గొన్నారు. మాదిగల మద్దతు బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డికే అని తెలంగాణ ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యుడు చిలుకమారి గణేశ్ తెలిపారు. మండలంలోని మామిళ్లగూడెం, పెద్దరావులపల్లి, కప్రాయిపల్లి, గౌస్‌కొండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కిషన్, నర్సింహ, కె.నర్సింహ, సురేశ్, భిక్షపతి, సుగుణ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : రైతుబంధు నిలిపిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, భూపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



భువనగిరి : నమూనా ఈవీఎంపై కారు గుర్తును చూపిస్తున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకుడు బాలెం రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం పలువురు యువకులు ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వలిగొండ : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పహిల్వాన్‌పురంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటసీ తుమ్మల వెంకట్ రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎలిమినేటి జాంగా రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమే



మోత్కూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

● బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమేనని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలు బస్వాపూర్ రిజర్వాయర్‌కు అందగానే బునాదిగాని కాల్వకు రిజర్వాయర్‌ను అనుసంధాన పరిచి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. మోత్కూరులో 30 పడకల ఆస్పత్రిని బీర్‌ఎస్ అధికారంలోకి రాగానే మంజూరు చేయిస్తానన్నారు. కాకతీయుల కాలం నాటి రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి మరింత సహకరిస్తానన్నారు. బీఆర్‌ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి పాటుపడే కిషోర్‌కే ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, జబర్దస్త్ నటుడు కార్తీక్, నాయకులు ధర్మేందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్

కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకుడు ఎం.ఎ.రహీం అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తిలో గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో భువనగిరి, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, రావుల రవీందర్‌రెడ్డి, అడ్వకేట్ చింతల సాయిబాబా, ఆజాద్, డప్పు వీరస్వామి, జూకంటి రవీందర్, వంగరి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యలపై ప్రశ్నించే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నరసింహకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చింతల శివ, పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్, ఎం బాడీ సాయి, మాటూరు సుశాంత్, గంటపాక నరేష్ పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవం

తుర్కపల్లి : మండలంలోని వాసాలమర్రి గ్రామ శివారులో గల గుట్టపైన కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణాన్ని వేదమంత్రాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, నిర్వాహకులు పలుగుల నవీన్‌కుమార్, ఉమారాణి, శ్యాంసుందర్, పోతరాజు నర్సింహులు, చెన్నకృష్ణయ్య, ఉపసర్పంచ్ మధు, నాయకులు జహంగీర్, లింగయ్య, ఆంజనేయులు భక్తులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి జాతర

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని చిల్లాపురం గ్రామ సమీపంలోని గుట్టల్లో వెలిసిన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున నిర్వహించే జాతర సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునుంచే స్నానాలు ఆచరించి రామలింగేశ్వరస్వామికి పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాలు, మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు. పవన్ శాస్త్రీ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు.